**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 220 | బుధవారం, మార్చి 12, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


# నిరుద్యోగులకు భరోసా

**నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం**

**ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం: డిప్యూటీ సీఎం భట్టి**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి వర్తింపు**

**కొత్త పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం.. రూ.6000 కోట్ల కేటాయింపు**

**15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు.. జూన్ 2న మంజూరు పత్రాల అందజేత**


హైదరాబాద్, మార్చి 11 : నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మంది యువతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు. అందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం పథకాన్ని

(మిగతా 2వ పేజీలో)



**గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించింది. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయి.**

**- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



# ఆర్ఆర్ఆర్‌పై గడ్కరీ హామీ ఇచ్చారు

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**అన్ని అనుమతులు 2 నెలల్లో ఇస్తామని గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి**

**అన్ని క్లియరెన్స్ లు వచ్చాక మోదీ దృష్టికి తీసుకువెళతానని చెప్పారని వెల్లడి**

**హైదరాబాద్-మచిలీపట్నం రహదారి కోసం 2 ప్యాకేజీలుగా టెండర్లు పిలుస్తున్నట్లు వెల్లడి**

రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్ లు వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గడ్కరీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సంగారెడ్డి-భువనగిరి-చౌటుప్పల్ వరకు

(మిగతా 2వ పేజీలో)

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం: సీఎం చంద్రబాబు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి

మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణ



రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్యకర రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం దిగజారి, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని, తీవ్రవాదం అరికట్టడానికి, మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల భూములను కాపాడటానికి ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)



# సొరంగంలోకి రోబోలు

**నేటినుంచి సహాయక చర్యల్లో మరమనుషులు**

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్న అన్వి సంస్థ**

**సొరంగంలో మరో మృతదేహం ఆనవాలు**

నాగర్‌కర్నూల్ : ఎస్ఎల్‌బిసిలో సొరంగం కూలిన ఘటనలో సహాయక చర్యలు చేపట్టడానికి రోబోల వినియోగం మొదలైంది. మంగళవారం ప్రయోగాత్మకంగా సొరంగంలో మాస్టర్ రోబోను అమర్చారు. దీంతో పాటు సిగ్నలింగ్ వ్యవస్థ, కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా కంట్రోల్ రూమ్‌ను సైతం ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన అన్వి లీడ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సంస్థకు చెందిన ప్రతినిధుల రూపంలో సహాయక చర్యలు చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. జీరో పాయింట్ మర మనుషులు వెళ్లి సహాయక చర్యలో పాల్గొనే పరిస్థితులు లేవు. మరో ప్రమాదాన్ని కొనితెచ్చుకోవద్దన్న కారణంతో ప్రభుత్వం రోబోల వినియోగానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 16 రోజులకు ఒక మృతదేహం లభించగా మరో ఏడుగురి కోసం అన్వేషణ తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. సహాయక చర్యలకు ఉబికి వస్తున్న నీటి ఊట టిబిఎం వెనుకభాగంలోని ఇనుప పైపుల రేకులు అడ్డంకిగా మారాయి. ఈ తరుణంలో అన్ని అవాంతరాలను ఛేదించుకుంటూ రోబోలు రెస్కూ ఆపరేషన్ ఎలా నిర్వహిస్తుందన్న ఆసక్తి సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎస్ఎల్‌బిసి సొరంగంలో మంగళవారం మరో మృతదేహం ఆనవాళ్లను

(మిగతా 2వ పేజీలో)

# ఇచ్చిన గడువిక చాలు.. సర్కారును చీల్చి చెండాడుదాం



ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరు

రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై రణభేరి మోగిద్దాం

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతిద్దాం

ఉద్యోగుల సమస్యలపై ఉభయ సభల్లో గళమెత్తాలి

బీఆర్ఎస్‌పై తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలి

పార్టీ ప్రజాప్రతినిధులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం



# ఐదేళ్లలో ప్రపంచమంతా చూసేలా ఏపీలో మోడల్ ఎడ్యుకేషన్

**విశాఖపట్నంలో విద్యామంత్రుల కాంక్లేవ్ నిర్వహిస్తాం: నారా లోకేశ్**

**యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్‌కు ఏకీకృత చట్టం తెస్తామని వెల్లడి**

**కాలేజి నుంచి బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధం: మంత్రి**

**గత ప్రభుత్వ నిర్వాకంవల్ల విద్యా ప్రమాణాలు పడిపోయాయని వ్యాఖ్య**

**ప్రజాప్రతినిధుల చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన**

**శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్**

అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సహకారంతో రాబోయే అయిదేళ్లలో ప్రపంచమంతా మనవైపు చూసేలా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్స్ పై శాసనసభలో జరిగిన చర్చలో మంత్రి లోకేశ్ విద్యారంగ సమస్యలు, పరిష్కారాలు, సంస్కరణలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కష్టమైన విద్యాశాఖను కోరుకున్నానని, కేజీ టు పీజీ ప్రక్షాళన చేయాలని

(మిగతా 2వ పేజీలో)



## అక్రమ కలప లారీలు సీజ్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్,

మార్చి 11: ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, ఎర్రంపేటలో సమీపంలో అక్రమ కలపను తరలిస్తున్న లారీలను సీజ్ చేసిన దృశ్యం.అక్రమంగా కలపను తరలిస్తున్న మూడు లారీలను పట్టుకుని సీజ్ చేసినట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.దినేష్ పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఎర్రంపేట గ్రామ సమీపంలో అక్రమంగా మారుజాతి పుల్లను మూడు లారీలలో తరలిస్తుండగా సిబ్బందితో కలిసి దాడి నిర్వహించామన్నారు. పేరుపాలెం నుండి ఎర్రంపేట గ్రామానికి ఒక లారీ, కొయ్యలగూడెం సమీపంలోని ఇటికల బట్టి నిర్వహణకు మరో రెండు లారీలలో అక్రమ కలప రవాణా అవుతున్నట్లు విచారణలో వెల్లడైందని రేంజర్ ఏ శివరామకృష్ణ పేర్కొన్నారు. పట్టుకున్న కలప విలువ లక్ష రూపాయలుగా అధికారులు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఓని చెక్ పోస్ట్ సిబ్బంది శివాజీని ఉన్నతాధికారులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో తండ్రి, కూతురు మృతి






జనసముద్రంన్యూస్, మార్చి11, వెల్దుర్తి మండలం.

రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందిన సంఘటన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి లో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే ఆగి ఉన్న ట్రాక్టర్ను ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో తండ్రితో పాటు చిన్నారి చనిపోవడం జరిగింది. ఈ సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తి పెట్రోల్ బంకు వద్ద జరిగింది. మండలం లోని మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన పల్లా శ్రీను (30), కూతురు రూప(3) ఇరువురు మాచర్ల నుండి స్వగ్రామమైన మిట్టమీద పల్లె కి వెళ్తుండగా వెల్దుర్తి లోనే పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే తండ్రి, కూతురు చనిపోవడం జరిగింది. ఈ ఘటనతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## వైస్సార్సీపీ అధ్యక్షులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చలో ఏలూరు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చ్ 11 రేపు అనగా 12/03/2025 బుధవారం ఉదయం 9:00 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసన మరియు కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరుగుతుంది కావున ఈ పార్టీ కార్యక్రమం కి సంబంధించిన యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించి చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు జిల్లా మరియు నియోజకవర్గ పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు, ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, సర్పంచులు, ఎంపిటిసి లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, పాల్గొనాలని పిలుపునిచ్చిన వైస్సార్సీపీ చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు





## చికెన్ సెంటర్ వేణు ఇచ్చిన విందులో పాల్గొన్న టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లె, జనసముద్రం న్యూస్ మార్చి 11:-లక్కిరెడ్డిపల్లి మండలం, ఈడిగపల్లె గ్రామానికి చెందిన చికెన్ సెంటర్ వేణు ఆహ్వానం మేరకు మంగళవారం టిడిపి నాయకులు మౌర్యరెడ్డి, యనమల మదన్మోహన్ విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. మౌర్యారెడ్డి ని, మదన్మోహన్ను చికెన్ సెంటర్ వేణు శాలువ కప్పి దండ వేసి పూల బొకేతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆంజనేయులు, బాలాజీ, కట్టమీద ఆంజనేయులు, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు, వేణు బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి నాయకుడికి కార్యకర్తకి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**ఎమ్మెల్సీగా కేతావత్ శంకర్ నాయక్ కి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మండల నాయకులు**

**కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన కేతావత్ శంకర్ నాయక్ కి శుభాకాంక్షలు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు.**





దామరచర్ల మండలం.మార్చి 11.(జనసముద్రం న్యూస్): పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్తకి నాయకుడికి తగిన న్యాయం చేకూర్చగలిగినది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు అన్నారు,మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుండి జడ్పిటిసి గా జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్సీగా ఎదిగినటువంటి కేతావత్ శంకర్ నాయక్ కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తరపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఆయన ప్రజలకు చేసినటువంటి సేవలను చూసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గిరిజన ముద్దుబిడ్డ ఆపద ఉందని అర్ధరాత్రి తలుపు తట్టిన ప్రతి పేదవాడికి తన వంతుగా సహాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను పార్టీ అధికారంలో ఉన్న లేకుండా కంటికి రెప్పలా కాపాడుతూ తను చేసిన అనేక ప్రజా సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ గిరిజన బిడ్డకి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి చట్టసభల్లో అడుగుపెట్టే విధంగా పార్టీ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని అలాగే సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం 4 ఎమ్మెల్సీలు కూడా బడుగు బలహీన వర్గాలకే కేటాయించడం కాంగ్రెస్ పార్టీ యొక్క సమన్వయ పాలనకు నిదర్శనమని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు అందరూ ఐక్యతతో ఉండి పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో గడపగడపకు తీసుకువెళ్లి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరినీ గెలుపు దిశగా కృషి చేయాలని అలాగే కేతావత్ శంకర్ నాయక్ ని ఎమ్మెల్సీ ని చేయడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డికి ఎఐసిసి పెద్దలకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మరియు నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యులు రఘువీరారెడ్డికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తాళ్లపల్లి విజయ్,మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్ నాయక్,మాజీ సర్పంచ్ అజ్మీర లింగా నాయక్,మాజీ ఎంపిటిసి ధీరావత్ నెహ్రూ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ ఓబిసి మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్,జిల్లా నాయకులు అలంపల్లి వసంత్ కుమార్,సీనియర్ నాయకులు సందాల సదానందం,జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మహమ్మద్ సద్దాం,మండల మైనార్టీ నాయకులు సయ్యద్ ఖాదర్,మండల నాయకులు పద్మం సత్యనారాయణ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య,పాతులోతు విజయ్,బత్తిని వెంకటేశ్వర్లు,పోలేపల్లి విజయ్,గాంధీ,అలుగుల దుర్గారావు,అన్నేబోయిన చెన్నయ్య,కుర్ర నాగరాజు,కానసాని విజయ్,ఘని షాహిద్,శంకరన్న యువసేన మండల అధ్యక్షులు నారబోయిన మధు గౌడ్,రూపావత్ శంకర్,రాజు,షేక్ షఫీ,ఆనంద్ నాయక్,నాగా నాయక్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఏఐఎస్ఎఫ్ వినతి

**సత్య సాయి జిల్లాకు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి**

**పీజీ విద్యార్థులకు శాపంగా మారినటువంటి జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర,చంద్రశేఖర్ రెడ్డి**



కదిరి,జన సముద్రం న్యూస్ మార్చి 11:- శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ కి పుట్టపర్తి విమానాశ్రయం వద్ద జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర,చంద్రశేఖర్ రెడ్డి లు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేషం మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాల లేకపోయడం దౌర్భాగ్యం అని చెప్పుకోవచ్చు.జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్నా బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న డిగ్రీ కళాశాలకు నిధులు మంజూరు కాక ఏళ్ల తరబడి నిర్మాణానికే పరిమితం అయింది.అదేవింగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలకు సొంత భవనాలు లేక చాలి చాలని అద్దె భవనాల్లో ఉంటూ కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.కావున కరువు జిల్లా విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని సొంత భవనాలు నిర్మించాలి.అదేవిదంగా శంకుస్థాపన కే పరిమితమైన మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టి త్వరగా పూర్తీ చేయాలి అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి, మహేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఆయా మండలాలలో భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లాకలెక్టర్ టి. ఎస్. చేతన్**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 11: జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భూసేకరణకు సంబంధించి అన్ని పనులను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ ద్వారా ఎన్.హెచ్ 342 , ఎన్ హెచ్ 716 జి,జాతీయ రహదారులు,వివిధ భూ సేకరణ సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి సేకరించిన భూమిలబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయా మండలాల్లో జరిగిన పురోగతి పెండింగ్ పనుల పై ఆయా శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.చిన్నరాయుని పల్లి ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ సమస్య పరిష్కరించవలెను ఎన్ హెచ్ ప్రాజెక్టులు వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా చర్యలు సంబంధించిన ఆయా రహదారి కూడలిలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. గోరంట్ల,అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు మార్పులు త్వరితగతిన కార్యక్రమాలు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.బుక్కపట్నం మండలం సిద్ధారంపురం గ్రామ పంచాయతీ భవనం బుక్కపట్నం గ్రామ గోశాల సమస్య,పుట్టపర్తి పెదబల్లి మరియు బుదిలి భూ సేకరణకు సంబంధించిన సంబంధించిన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. సెట్టిపల్లి గ్రామం టవర్ 22 టవర్ల షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఏ ఐ పిడి బి అశోక్ కుమార్, ముత్యాలరావు,బి నాగరాజు, ఎల్ సుజాత,ఎమ్మార్వోలుబి మారుతి,కళ్యాణ్ చక్రవర్తి, సురేష్ బాబు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న అంగన్ వాడి పోస్టులను భర్తీ చేయండి

**గతంలో అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు నిధులు కేటాయించి పూర్తి చేయండి.**

**అసెంబ్లీలో నియోజకవర్గ అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 11:పుట్టపర్తి నియోజకవర్గం లో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్ట్ లను భర్తీ చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శాసనసభ సమావేశాల సందర్భంగా మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో పుట్టపర్తి నియోజకవర్గ అంగన్వాడి సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు.నియోజకవర్గంలో సుమారు 451 అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని ఇందులో 250 భవనాలు ప్రైవేట్ అద్యభవనాల్లో ఉన్నాయని గుర్తు చేశారు వీటికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి వాటి నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ద్వారా సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే కోరారు.గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిలో 30 అంగన్వాడీ భవనాలకు నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయాయని వాటికి నిధులు మంజూరు చేసి వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు.నియోజకవర్గంలో 116 అంగన్వాడి సూపర్వైజర్ పోస్టులు ఉన్నాయని ఇందులో కేవలం 55 మాత్రమే పనిచేస్తున్నారని మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయని , దీంతో చిన్నపిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందుకుండా పోతుందని గుర్తు చేశారు. అంగన్వాడి పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ఉన్న సిబ్బందికి పని ఒత్తిడి ఎక్కువగా ఉందని దీంతో అంగన్వాడి సెంటర్ల పర్యవేక్షణ సక్రమంగా జరగడంలేదని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు.పుట్టపర్తి నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి అని అందులో పుట్టపర్తి ప్రాజెక్టు ఒకటి మరొకటి ఓడి చెరువు ప్రాజెక్టుగా కొనసాగుతున్నాయని తెలిపారు.నియోజకవర్గంలో ఉన్న అన్ని అంగన్వాడీ సెంటర్లలో చిన్న పిల్లలకు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని తగినంతమంది సిబ్బందిని ప్రభుత్వం ద్వారా నియమించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం ద్వారా సంబంధిత శాఖ మంత్రిని కోరారు.ఎమ్మెల్యే ప్రశ్నకు సమాధానం ఇస్తూ అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం ద్వారా భర్తీ చేస్తామని అన్ని అంగన్వాడి సెంటర్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు.




## జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

జన సముద్రం న్యూస్ మార్చి 11 ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలవరం చింతలపూడి గోపాలపురం నియోజకవర్గాల నుండి జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వస్తారని దానికి అనుగుణంగా ఏర్పాట్లను చేస్తున్నామని జనసైనికులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారని జనసేన ఆవిర్భావానికి ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా తరలిరావడానికి జనసేన పార్టీ అభిమానులు సిద్ధంగా ఉన్నారని ఈనెల 14వ తేదీన జరగనున్న ఆవిర్భావ సభలో గౌరవనీయులు జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఈ 11 సంవత్సరాల జనసేన పార్టీ నడిపిన విధివిధానాలు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిగా ఆవిర్భావ సభను నిర్వహించడం ఇకపై జరగవలసిన పార్టీ విధివిధానాలను నాయకులకు కార్యకర్తలకు జన సైనికులకు వీర మహిళలకు దిశనిర్దేశం చేయనున్నారని పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అధ్యక్షులు వారి ఆదేశాలతో ఇకపై పార్టీ కార్యక్రమాలను కార్యకర్తలకు అండగా ఉంటూ ముందుకు వెళ్తానని ఆవిర్భావ సభను జయప్రదం చేయడమే తమ లక్ష్యమని తెలియజేశారు



## వంక వారి గూడెం పాఠశాలకు సోలార్ సిస్టం బహుకరణ

జనసముద్రం న్యూస్ మార్చి 11 ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంక వారి గూడెం గ్రామం లో గిరిజనులలో విద్యా చైతన్యంతో పాటు.. నైతిక విలువలను, దేశభక్తిని ప్రబోధిస్తూ స్వచ్ఛందంగా భారతీ సేవా సమితి నిర్వహిస్తున్న వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల కృషి ప్రశంసనీయమైనదని కాళీపట్నపు ఫౌండేషన్ నిర్వాహకులు శ్రీ ఎస్ వి సుబ్బారావు గారు అన్నారు. నేడు వంకావారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాలకు కాళీపట్నపు ఫౌండేషన్, ఏలూరు వారు సుమారు ఆరు లక్షలు ఖరీదు చేసే" సోలార్ సిస్టం ఏర్పాటు చేసి పాఠశాలకు నేడు అందచేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు గారు సోలార్ సిస్టమును. ప్రారంభించినారు. సౌర శక్తి వలన విద్యుత్ని ఆదా చేయడమే కాకుండా కరెంటు ఖర్చు పాఠశాలకు తగ్గుతుందని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా సూర్యకాంతిని సోలార్ శక్తి ద్వారా విద్యుత్ గా సద్వినియోగం చేసుకోవచ్చని సోలార్ సిస్టం కాంట్రాక్టర్ శ్రీ సతీష్ గారు అన్నారు.ఈ కార్యక్రమంలో.. వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్, భారతీయ సేవా సమితి సభ్యులు గారపాటి రాంబాబు, కొండపల్లి దుర్గాప్రసాద్, పాఠశాల ప్రధానాచార్యులు ఎంవీఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. వేదుల జనార్ధన రావు.



## ఊరి దేవర వేడుకకు
## హాజరైన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నకేశవరెడ్డి

జనసముద్రం న్యూస్ మార్చి 11 ( పామిడి)

గుత్తి మండల పరిధి లో ఉన్నటువంటి బాచుపల్లి గ్రామలో సుంకులమ్మ దేవర కార్యక్రమానికి వైయస్సార్సీపి నాయకుల పిలుపుమేరకు ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కత్తిమల పెమ్మక చెన్నకేశవరెడ్డి ,పామిడి టౌన్ ప్రెసిడెంట్ నాగురు ఈశ్వర్ రెడ్డి మంగళవారం రోజున గుత్తి మండలం బాచూపల్లి గ్రామం లో జరుగు దేవర కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు, శివ యాదవ్, మీసాల రామచంద్ర, సూరి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.




## ఘనంగా అహుడా చైర్మన్ టీ.సీ.వరుణ్ జన్మదిన వేడుకలు

జనసముద్రం న్యూస్ మార్చి 11 ( పామిడి)

పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రి నందు పామిడి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు అహుడా చైర్మన్,టీ.సీ.వరుణ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ వైద్య శిబిరం,నందు, డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి రోగులకు, బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు అదే విధంగా ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసైనికులు అంతా కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డాక్టర్స్, హాస్పిటల్ కమిటీ మెంబర్, చిలకల రాజగోపాల్, జనసేన పార్టీ నాయకులు వడ్డే రాము, వేణు,షేక్షావలి, ఖాజావలి,నక్కలరామాంజనేయులు, శరత్ బాబు, లాలు స్వామి, సీనప్ప, మధు, సంపత్తు, సాయి,సతీష్ ,సుబ్బు, సిద్ధ,రామాంజనేయులు, శివరాం, నక్కల నవీన్, రాజు,సి.ధనుంజయ, సందీప్ కుమార్, కూటమి నాయకులు తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థులను యువతను మోసం చేసింది అప్పటి జగన్ ప్రభుత్వమే

### తెలుగు యువత మండల అధ్యక్షుడు కొలిమి పకీరయ్య

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 11 రాష్ట్రంలో ఉన్న విద్యార్థులను యువతను మోసం చేసింది అప్పుటి వైఎస్ జగన్ ప్రభుత్వం అని తెలుగు యువత మండల అధ్యక్షులు కొలిమి పకీరయ్య ఆరోపించారు.లక్కిరెడ్డిపల్లె మండలంలో తెలుగు యువత పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో పాలకులు అధినాయకులు వాళ్ళ జాబ్ క్యాలెండర్ ఐదు సంవత్సరాలు పూర్తయింది కానీ యువకులకు చేసింది ఏమి లేదు. అప్పుడు లేని నిరుద్యోగత ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలకే నిరుద్యోగత పెరిగిపోయింది అని ఆరోపిస్తున్నారు అన్నాడు చంద్రబాబు 2014- 19 ఫీజు రీయింబర్స్మెంట్ పుష్కలంగా ఇచ్చారు. మీ హయాంలో ఇటువంటి కార్యక్రమాలు చేయకుండా కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంపై ఏడుస్తున్నారు వైసీపీ నాయకులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తు న్నారు కానీ కూటమి ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది చెప్పిన ప్రతి ఒక్క హామి ని తూచా తప్పకుండా నెరవేస్తారు చంద్రబాబు నాయుడు అని అన్నాడు ఆయన టీంలో పని చేసే ప్రతి ఒక్క ఎమ్మెల్యే మంత్రికి కూడా విషయాన్ని తెలియపరుస్తూ ఎప్పటికప్పుడు రాష్ట్ర బాగోగులను ముందుకు తీసుకుంటున్నారు కావున అందరికీ మంచి జరిగే విధంగా ప్రతిక్షణం కూటమి ప్రభుత్వంతో సాధ్యమవుతుంది పరిశ్రమలు నిరుద్యోగులకు ప్రతి ఒక్కరికి కూడా



న్యాయం జరుగుతుంది గత పాలకులు చేసిన కొన్ని తప్పిదాలను గాడిలో పెట్టడానికి కొంచెం సమయం పట్టింది అంతే తప్ప మిగతాదంతా కూడా సక్రమంగా జరుగుతూనే ఉంది అధికారులు ప్రజలకు మమేకమై పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మండల నాయకులు సిద్దయ్య లాయర్, యూత్ కార్యదర్శి మండల కార్యదర్శి కంచర్ల రామాంజనేయులు, తెలుగు యువత సభ్యులు నార కట్ల రమణ పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15.26 కోట్లు మంజూరు చేయండి

### కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి (మార్చి 11) ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.15.26 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ను ఎంపీ మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల పరిధిలోని రోగులకు సేవలందిస్తున్న ఏలూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)కు అత్యవసర వైద్య పరికరాలు సమకూర్చడం కోసం పవర్ గ్రిడ్ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.3.09 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా రోగులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా కీలకమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉందని ఎంపీ మహేష్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూజివీడు ట్రిపుల్ ఐటీలో అకడమిక్ లాబొరేటరీలను సమకూర్చడానికి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విన్నవించారు. ప్రయోగశాలల్లో పరికరాలు లేకపోవడం, విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో అందించిన పరికరాలు 90 శాతం వాడుకలో లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త



పరికరాలను సమకూర్చడం కోసం ఆయా విభాగాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఎన్టిపిసి నుంచి రూ.12.17 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ విన్నవించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# ఈనెల 23న నిర్వహించే ఉల్లాస్ పరీక్షలకు ఏర్పాట్లు.

### జిల్లాలో 7,321 మంది అభ్యాసకులు పరీక్షలు వ్రాసేందుకు 732 పరీక్షా కేంద్రాలు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 11ఏలూరు జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదైన నిరక్షరాస్యులైన వయోజనులకు ఈనెల 23వ తేదీన నిర్వహించే పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఉల్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వయోజన విద్యా, విద్యాశాఖ, తదితర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉల్లాస్ కార్యక్రమం కింద అక్షరాస్యత శిక్షణ పూర్తిచేసిన 7,321 మంది ఈ పరీక్షలు వ్రాయనున్నారని అందుకోసం 732 పాఠశాలలు గుర్తించి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ వారు ఈనెల 23వ తేదీ ఆదివారం అంగన్వాడీ సెంటర్ లో గానీ, స్థానిక పాఠశాలల్లో గానీ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని ఈ మధ్యలో ఏ 3 గంటలైన అభ్యర్థులు పరీక్షలు వ్రాయవచ్చన్నారు. మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారి %-% 2, సెర్ఫ్ ఎపిఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఈ పరీక్షలను సమర్ధవంతముగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఐసిడిఎస్ పిడి పి. శారద, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, వయోజన విద్యా శాఖ డిడి ప్రభాకరరావు, ఉల్లాస్ నోడల్ అధికారి, ఆర్. విజయ కుమార్ పాల్గొన్నారు.



## లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో రెడ్డేయ్య సస్పెండ్.

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 11

లక్కిరెడ్డిపల్లి ఎంపీడీవో గా పనిచేస్తున్న రెడ్డయ్యను సస్పెన్షన్ చేస్తున్నట్టు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు ఒంటిమిట్ట ఎంపీడీఓగా పనిచేసిన సమయంలో నిధులు దుర్వినియోగం చేసిన ఎంపీడీవో రెడ్డేయ్య.పైనవిచారణ చేపట్టిన జిల్లా ఉన్నతాధికారులు. విచారణలో రూ 6 లక్షలు విధులను దుర్వి ని యో గం జరిగిందని తేల్చిన ఉన్నతాధికారులు. ఎంపీడీవో రెడ్డే య్య తో పాటు మరో నలుగురు సిబ్బంది ని సస్పెండ్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు...





## నేడు మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో
## జరుగనున్న ముఖ్యమైన అంశాలపై కౌన్సిలర్ సమావేశం

జనసముద్రంన్యూస్, మార్చి 11, మాచర్ల.మాచర్ల పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిలర్ సమావేశం నేడు (బుధవారం) జరుగునున్నట్లు మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ వేణు బాబు మాట్లాడుతూ ఈ సమావేశానికి మాచర్ల శాసనసభ్యులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరవుతారని కమిషనర్ వేణుబాబు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి మరియు ముఖ్యమైన విషయాలపై సమావేశంలో ఉదయం 11 గంటలకు చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు తప్పక హాజరుకావాలని తెలిపారు.





## పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ రుణ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల కు పెంచిన ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ కి ఏలూరు జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలను తెలియ చేసినారు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి మార్చి 11

ఏలూరు జిల్లా పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా పోలీసు ఉద్యోగులకు అవసరాల కొరకు అందించబడుతున్న రుణ పరిమితిని రూ. 3,00,000 నుంచి రూ. 5,00,000 వరకు పెంచుతూ జిల్లా పోలీస్ అధికారి, శ్రీ ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ నిర్ణయం తీసుకున్నారు.ఈ పెంపుతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆర్థికంగా మరింత మద్దతు లభించనుంది. అత్యవసర అవసరాలు, పిల్లల విద్య, వైద్యం, గృహ అవసరాలు వంటి ఖర్చులకు ఇది ఉపయోగపడుతుంది అని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచిస్తూ, పోలీసు సిబ్బందికి ఆర్థిక భరోసా కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. రుణ మంజూరుకు సంబంధించిన వివరాలకు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ఏలూరు జిల్లా ఏ ఆర్ డిఎస్పీ చంద్రశేఖర్ ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఆర్. ఐ పవన్ కుమార్ పోలీస్ కోపరేటివ్ సెక్రెటరీ శ్రీనివాసరావు శానం రమేష్ బాబు, శ్రీ రామ్, మరియు సభ్యులు జిల్లా ఎస్పీ ని కలిసినారు

# ఏపీ హెూంశాఖ పై అసెంబ్లీలో ప్రసంగించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, మార్చి 11, వెల్దుర్తి, మాచర్ల.

జగన్ రెడ్డి పాలనలో ఆనాడు ఏపీలో హెూంశాఖ పనితీరు, లా అండ్ ఆర్డర్ సమస్యలపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం మాట్లాడారు. ఆనాడు ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు నాయుడు ఇంటిపై జగన్ రెడ్డి దాడి చేయించారని రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన తనపై ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేశారని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజుకు గుర్తు చేశారు. సీనియర్ కార్యకర్తగా అన్న ఎన్టీఆర్ పై ఉన్న ప్రేమతో పార్టీ కోసం పాటు పడే వ్యక్తి తోట చంద్రయ్య. అటువంటి కార్యకర్తను ముక్కోటి ఏకదశి రోజు వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో పీకపై కత్తి పెట్టి.. జై జగన్ అంటే వదిలేస్తాం అని వైసీపీ మూకలు బెదిరించగా.., జై చంద్రబాబు అని ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి తోట చంద్రయ్య అని సభలో ఉద్ఘాటించారు. అలానే బీసి కులానికి చెందిన మరోవ్యక్తిని అతి కిరాతంగా చంపి.., ఆయన కుటుంబ సభ్యులనే నేరస్తులుగా చిత్రీకరించారు. ఇటువంటి ఘోరాలు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి సోదర్ల నేతృత్వంలో ఆనాడు కోకల్లలుగా జరిగాయని వెల్లడించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు తీసుకుని.., తొలిసారిగా కారంపూడి నుంచి మాచర్లకు రోడ్ షో నిర్వహించగా.., 33 కిలోమీటర్ల రోడ్డు మార్గం 9 గంటలకు పైగా పట్టిందని.., దాన్ని చూసి ఓర్వలేక అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనేక హత్య రాజకీయాలకు తెర తీశారని వివరించారు. మండాలనికొక టీడీపీ నాయకుడిని ఎంచుకుని హత్య చేయాలని పథకం రచించారని బ్రహ్మారెడ్డి సభలో చెప్పుకొచ్చారు. చంద్రయ్య హత్య కేసును సీఐడీకి అప్పగించడం పట్ల సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి బ్రహ్మారెడ్డి సభ ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. మాచర్ల లో తాలిబన్ రాజ్యం నడిపించారు %-% ఎమ్మెల్యే జూలకంటి గత ప్రభుత్వంలో పిన్నెల్లి బ్రదర్స్ మాచర్ల నియోజకవర్గంలో తాలిబన్ రాజ్యం నడిపించారని శాసన సభలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సభ్యులకు వివరించారు. పోలీసులను అడ్డంపెట్టుకుని.., బాధితులను ముద్దాయిగా మార్చి.., ఆరాచక పాలన సాగించారని ఆయన వాపోయ్యారు. ఖాకీ యూనిఫాం సిగ్గుతో తలదించుకునేలా మాచర్లలో పోలీసులు వ్యవహరించారని విమర్శించారు. ఎన్నికల ముందు ఆనాటి ఇంటెలిజెన్సీ డీజీ సీతారామాంజనేయులు, పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి తనను ఎస్పీ ఆఫీసుకు పిలిపించి..,నువ్వు ఎవరినో హత్య చేసేందుకు కుట్రలు చేస్తున్నావ్..? రెండు కోట్ల సుఫారీ కూడా ఇచ్చావంటా..! నీ వెనుక యరపతినేని శ్రీనివాసరావు, అలపాటి రాజా ఉన్నారు అంటూ లేనిపోని కట్టుకథను అల్లి భయపెట్టే ప్రయత్నం చేశారని సభలో బ్రహ్మారెడ్డి ప్రస్తావించారు. ఏదో ఒక నేరం మోపి.., తన మానసిక స్థైర్యంపై దెబ్బకొట్టాలని అనేక ప్రయత్నాలు చేశారని.., వాటన్నింటిని సమర్ధవంతంగా



ఎదుర్కొన్నామన్నారు. నాపై అక్రమంగా 8 కేసులు పెట్టారు జూలకంటిఆనాడు మాచర్ల నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని, అప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించినందుకు తనపై అక్రమంగా 8 కేసులు బనాయించారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శాసన సభలో అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కౌర సభను పారద్రోలి గౌరవ సభను నిలిపిన చంద్రబాబుకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అయితే.., పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు మాచర్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనకు తావివ్వకుండా కార్యకర్తల ఎమోషన్స్ సైతం కంట్రోల్ పెట్టి పాలన సాగిస్తున్నామని సభకు స్పష్టం చేశారు బ్రహ్మారెడ్డి. చంద్రబాబు నాయుడు ఒక్క అవకాశం ఇస్తే.., రాష్ట్రంలో రౌడీ రాజకీయం తొడలు కొట్టే పరిస్థితి లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ఏపిని గంజాయి వనంలా మార్చారని.., ఆనాడు ఆంధ్రప్రదేశ్ అంటే గంజాయికి, డ్రగ్స్ కు కేరాఫ్ గా మారాయని చెప్పారు. పోలీసులను సైతం ఏమార్చి.., వారికి ఇవ్వాల్సిన ఉద్యోగ బెనిఫిట్స్ ఏమీ ఇవ్వకుండా వాతలు పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత పోలీసు శాఖలో బకాయిలను క్లియర్ చేస్తూ.., వారికి బాసటగా నిలుస్తుందని గుర్తు చేశారు. అలానే సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న అకృత్యాలు, నీచపు రాతలపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. అలానే ఉద్యోగ సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందన్నారు.ఏపీ హెూం శాఖ పై సభలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు డిప్యూటి స్పీకర్ రఘురామకు, మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు,బ్రిడ్జిల నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కల నుండి వలిగొండ వరకు వెల్లె రోడ్డు మార్గంలో కనుముక్కల దాటిన తర్వాత ఆషిగాని కుంట కోతకు గురై,ఇరువైపులున్న రైతులు అక్రమంగా తవ్విన రోడ్డును వెంటనే పూడ్చి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలోని సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలను సర్వే చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజుకు వందలాదిమంది పోచంపల్లి,కనుముక్కల మీదుగా వలిగొండ వరకు వెల్లె దారి కనుముక్కులలోని ఆషిగాని కుంట వద్ద కొంతమంది తమ స్వార్థం కోసం రోడ్డును ఇరువైపులా తోవ్వడం వల్ల పెద్ద గుంతలు ఏర్పడి ఆ రోడ్డు వెంబడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ప్రాణాలు పోగొట్టుకొని కాళ్లు,చేతులు కూడా ఇరగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా పాలకులు ఆ రోడ్డు సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.కనుముక్కుల నుండి చౌటుప్పల్ కు వెళ్లే మార్గంలో కూడా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు.ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం గత ప్రభుత్వము శంకుస్థాపన చేసి శిలాఫలకము ఏర్పాటు చేశారు తప్ప బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలేదని అన్నారు.ఇంకా గ్రామంలో అనేకమంది రైతులకు రుణమాఫీ కాలేదని,రైతు భరోసా కూడా రాలేదని ఇప్పటికైనా




వారందరికీ రుణమాఫీ చేసి రైతు భరోసా ఇవ్వాలని కోరారు.గ్రామంలో అనేకమందికి ఇండ్లు,ఇండ్లస్థలాలు,రేషన్ కార్డులు,పెన్షన్లు రావలసి ఉన్నదని వారందరికీ వెంటనే ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,పట్టణ కార్యదర్శి దుబ్బకా జగన్,పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,శాఖ కార్యదర్శి జంగయ్య,గ్రామ నాయకులు జంగారెడ్డి,జనార్దన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,పాం దురంగారెడ్డి,నర్సిరెడ్డి,సాయిరెడ్డి,సూరమ్మ,అమురమ్మ, సుగుణమ్మ, శోభ,జయమ్మ, అలి వేల, యాదమ్మ,అమృత తదితరులు పాల్గొన్నారు

# మన ఓటు మనకే, బీసీలు సగం - బీసీలకు సగం వాటా దక్కాల్సిందే,మనమెంతో మన కంత వాటా రావాలి,ఘనంగా బీసీల బీష్మాచార్యుడు ఉ. సాంబశివరావు 78వ జయంతి ఉత్సవాలు

## - బీసీ దళపతి డాక్టర్ పరికి పండ్ల అశోక్

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11మహాబూబబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళ పేద వర్గాల సామాజిక ఉద్యమకారుడిగా, ఉద్యమాల ఉపాధ్యాయుడిగా, అందరికీ సుపరిచితమైన ఉ.సాంబశివరావు 78 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని , బిసి వాద సిద్ధాంత అవగాహనతో కూడిన సామాజిక న్యాయ కార్యాచరణ ప్రణాళిక అయినటువంటి బీసీలు సగం బీసీలకు సగం వాటా అనే శీర్షికతో వారు రచించిన, బి. సీ . ల సిద్ధాంత గ్రంథం బీసీ మ్యానిఫెస్టో పుస్తకాన్ని మంగళ వారం నాడు మరిపెడ విలేజ్ లో బీసీ మహాసభ ఆధ్వర్యంలో బీసీ నాయకులు కారంపూడి ఉపేందర్ అధ్యక్షతన ఆవిష్కరించడం నిజంగా వారికి నిజమైన ఘన నివాళి అర్పించినట్లు అవుతుందని, తెరమరుగైన ఇంతటి గొప్ప పుస్తకాన్ని వారి జయంతి సందర్భంగా ముద్రణ లోకి బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు తీసుకురావడం అభినందనీయమని డా :అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో బి సి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం నాయకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ మన ఓటు మనకే, బీసీలు సగం బీసీలకు సగం వాటా రాజ్యాంగబద్ధంగా దక్కినప్పుడే వారి ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ పట్టబద్రుల, టీచర్ ఎమ్మెల్సీ, మరియు స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, మున్సిపాలిటి, కార్పొరేషన్ ఎన్నికల్లో నిలబడ్డ



మన బీసీ నాయకులకే ఓటు వేయాలని కోరారు. అనంతరం అతిథులు బిసి మానిఫెస్టో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బీసీ, కుల, సంక్షేమ సంఘాల నాయకులు- పద్మశాలి సంఘం నాయకులు దేవరశెట్టి తిరుమలయ్య, పెండెం యాకయ్య, దేవరశెట్టి కృష్ణమూ ర్తి, దేవరశెట్టి వెంకన్న, అరుణ్ కుమార్ ,ఫ్యామిలీ డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, రామరాజు మున్నూరుకాపు, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# షీ టీమ్స్ సిబ్బందితో ఇంటర్మీడియాట్ పరీక్ష సెంటర్ వద్ద డేకాయ్ ఆపరేషన్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11

మహబూబాబాద్ రూరల్ పిఎస్ పరిధి మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా,షి టీమ్స్ ఎస్సై సునంద మరియు వారి యొక్క సిబ్బంది పార్వతి, సౌభాగ్య, రమేష్ తో కలిసిపరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిలను తేదీ 11- 3- 2025 రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం టిఎస్ మోడల్ స్కూల్ వద్ద విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టాలు చేస్తున్న ఆకతాయిలను షి టీమ్స్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని షి టీమ్స్ ఆఫీస్ కు తీసుకోవచ్చి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగింది. ఎవరైనా విద్యార్థులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డైల్ 100 షి టీమ్స్ నెంబర్ 8712656935, ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చును.




# రాచకొండ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిసిపి

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాదాద్రి భువనగిరి జోన్ నూతన డిసిపిగా నియమితులైన అక్షాంశ్ యాదవ్ ఐపిఎస్ మంగళవారం రోజున కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ని సిపి క్యాంప్ ఆఫీస్ ఎల్బీనగర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యాదాద్రి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని,నేరశాతం తగ్గింపుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని కమిషనర్ డిసిపికి సూచించారు.విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని,మహిళా భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ఘనంగా రామవత్ ప్రకాష్ నాయక్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మీదితండా గ్రామానికి చెందిన రామావత్ ప్రకాష్ నాయక్ జన్మదిన వేడుకలు నెమరగోముల మాజీ ఎంపీటీసీ దిరావత్ అనిత వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీది తండా,కింది తండా,జియాపల్లి తండా గ్రామాల లిఫ్ట్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.



# ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ఘనంగా సన్మనం

జనసముద్రం.ప్రతినిధీ పి శ్రీనివాస్: ఆమనగల్లు మున్సిపాలిటీ లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్. నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా మార్గమధ్యలో అమనగల్ లోని మాజి బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి వెళ్లి వివిధ గిరిజన సమస్యలపై చర్చించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు . జాటోతు హుస్సేన్ నాయక్. ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన బిజెపి నాయకులు. తదనంతరం పాలు అంశాల పైన గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు గిరిజన కుల సంఘ నాయకులు చర్చించుకోవడం జరపడం జరిగింది ..ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రాంపాల్,అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్, నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, ఆనంద్,బాలు,నరేందర్ రాథోడ్, భాస్కర్, జయరాం, శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు



# జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన సాంఘిక ప్రజ్ఞాకు అభినందన పత్రం అందజేస్తున్న దృశ్యం

జన సముద్రం న్యూస్ మార్చి 11 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్

సాన్వికకు జాతీయస్థాయి ర్యాంక్. హుజూర్నగర్ పట్టణానికి చెందిన సాన్విక ప్రజ్ఞకు జాతీయస్థాయి ర్యాంకు లభించడం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. సాన్విక స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది .ఇటీవల ఎయిమ్స్ ఒలంపియాడ్ హంట్ 2024 25 సంవత్సరానికి గాను జాతీయస్థాయిలో గణితం, సైన్స్ అంశాలపై నిర్వహించిన టాలెంట్ సెర్చ్ పరీక్షలో ప్రథమ ర్యాంక్ లభించింది. ఈ సందర్భంగా పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ మేరకు పై సంస్థ మేనేజ్మెంట్ ఈనెల తొమ్మిదో తారీఖున హైదరాబాద్ రవీంద్రభారతిలో ఒక అభినందన సభ ఏర్పాటు చేసింది. సాన్విక ప్రజ్ఞకు అభినందన పత్రం అందజేసింది .ఆమె టాలెంటును సంస్థ నిర్వాహకులు కొని ఆడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సాన్విక గణితం సైన్సో లోతైన పరిజ్ఞానం కలిగి ఉండటం అభినందనీయం అన్నారు. ఆమెకు ఎంతో భవిష్యత్తు ఉందని జోష్యం చెప్పారు. మునుముందు బాలిక అభివృద్ధికి తమ సంస్థ ప్రోత్సాహం అందిస్తుందని హామీ ఇచ్చారు. సెకండ్ క్లాసులోనే వయసుకు మించి సబ్జెక్టుపై లోతైన పరిజ్ఞానం కలిగి ఉండటం తమకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. సాన్విక ప్రజ్ఞ పట్టణానికి చెందిన చింతలపూడి రాజేష్ దివ్య ల కూతురు. రాజేష్ చింతలపూడి రాములు మనవడు. గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం కూడా సాన్విక ప్రజ్ఞను అభినందించింది.



# ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని హాజ్రత్ మొహమ్మద్ పీర్దాస్ చిస్తి యుల్ ఖ్వాజాయి నాయబి జలందర్ మీర్జాయి దర్గా షరీఫ్ 39ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం ఉర్సు ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మొహమ్మద్ షానుర్ బాబాకి దర్గా ముతావళి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముత్తావలి మొహమ్మద్ వహేద్ దాస్ చిస్తి,టిజెయు గౌరవ అధ్యక్షులు సిహెచ్ మత్యాస్,మహమ్మద్ సర్ఫరాజ్ మొహమ్మద్ కరీం,మహమ్మద్ నసిర్,మహమ్మద్ మునీర్,మైనారిటీ సహెూదరులు భక్తులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ నాయకులు కోడే బాల్ నరసింహ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రెక్కల ఆస్తిగా ఉండి కాయ కష్టం చేసి ఉండడానికి ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనేకమంది పేదలు,అభాగ్యులు దున్నుకోవడానికి సెంటు భూమి లేక నిలువ నీడ కోసం ఇంటి స్థలం లేక,ఇండ్లు లేక ఎంత కాలం ఈ కష్టాలతో కాలం గడపాలని అన్నారు.పాలకులు మారిన పేదల బతుకులు మాత్రం మారే పరిస్థితి లేదని ఆవేదన వెలిబుచ్చారు.70 సంవత్సరాల భారతావనితో ఇదిగో ఇల్లు,అదిగో ఇల్లు అని చెప్పారు తప్ప,ఇచ్చిన్నోడు మాత్రం ఒక్కడు లేడు అని అన్నారు.ఓట్ల కోసం మాయమాటలు చెప్పుడు తప్ప అమలు చేసే పరిస్థితి లేదని అన్నారు.అనేకమంది పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేక ఇంటి అద్దెలు చెల్లించక నరకయాతన పడుతున్నారని ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోచంపల్లి పట్టణంలో ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు.రానున్న కాలంలో ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం సిపిఎం




ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు.ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి,పొన్నముని కృష్ణ,గూడూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పూర్వవైభవం కోసం ఉత్తరాల ఉద్యమం

### 37వ రోజుకు చేరిన ఉత్తరాల ఉద్యమం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.11) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ గురుకుల పూర్వ వైభవం కోసం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఉత్తరాల ఉద్యమం ప్రారంభించారు.గురుకుల పాఠశాల కళాశాలల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.గురుకుల్ పూర్వ విద్యార్థి గోరుకంటి శ్రీనివాస్ ఉత్తరాల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలు పంపించారు.ఈ కార్యక్రమంలో కొత్తకొండ వెంకటేష్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిబి అంతం మన పంతం టీ. బి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్






మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి.11 మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం, టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లీల అధ్యక్షత వహించగా జిల్లా టీ.బి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతు ముఖ్యంగా క్షయ వ్యాధి గాలి తుంపర్ల ద్వారా టీబి సంక్రమించిన వ్యక్తి నుండి మరొక వ్యక్తికి సంక్రమిస్తుందని, రెండు వారాలకు మించిన దగ్గు, సాయంత్రం పూట పెరిగే జ్వరము, ఆకలి మందగించడం బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఇంకా కచ్చితత్వం కోసం జిల్లాలోని టీ హబ్ లో గల సిబినాట్ ద్వారా తెలుసుకోవచ్చని, నర్సింగ్ విద్యార్థినులు తమ తమ ప్రాంతాలకు కానీ వారి యొక్క క్షేత్ర స్థాయి పోస్టింగ్ ల లో ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆరు నెలలు మందులు వాడినచో ఇది పూర్తిగా నయమవునని, క్షయ వ్యాధి ఉన్నవారికి ప్రభుత్వము నెలకు వెయ్యి రూపాయలు పౌష్టికాహారం కోసం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ విషయం గురించి ప్రజలు అపోహలకు పోకుండా పూర్తి చికిత్స తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ ట్యూటర్స్ రమాదేవి, శిరీష చంద్రిక శృతి హారిన, రోహిణి, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, టిబి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం చెరువు కట్ట కరెంట్ స్టేషన్ పక్కన ఉన్న దర్గా లోని హాజ్రత్ మొహమ్మద్ పీర్దాస్ చిస్తి యుల్ ఖ్వాజాయి నాయబి జలందర్ మీర్జాయి దర్గా షరీఫ్ 39ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.అనంతరం ఉర్సు ఉత్సవానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీకి,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొహమ్మద్ ఇలియాస్ కి,సిపిఎం నాయకులు ఇమ్రాన్ కి దర్గా ముతావలి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దర్గా ముత్తావలి మొహమ్మద్ వహేద్ దాస్ చిస్తి మత్యాస్,మహమ్మద్ సర్ఫరాజ్ మొహమ్మద్ కరీం,మహమ్మద్ నసిర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ మునీర్ కి,మైనారిటీ సహోదరులు,హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవాబుపేటలో జాతరకు ముస్తాబైన శ్రీపెద్దమ్మ తల్లి ఆలయం.

### ఈనెల 12న పోచమ్మ బోనాలు

### 15న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట,మహా అన్నప్రసాదం

### జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన ముదిరాజులు

చిగురుమామిడి జన సముద్రం న్యూస్ మార్చి 11:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఈనెల 12నుండి 16వరకు శ్రీపెద్దమ్మతల్లి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ, ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు.మంగళవారం సొసైటీ అధ్యక్షుడు గుల్ల బాలయ్య, సంఘం అధ్యక్షుడు గుళ్ళ కనకయ్యలు మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే పెద్దమ్మ తల్లి జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈనెల 12న పోచమ్మ తల్లికి బోనాలు,13,14న ఆలయం వద్ద హోమంతోపాటు తదితర పూజ కార్యక్రమాలుఉంటాయని చెప్పారు.15న శనివారం ఉదయాన్నే అమ్మవారి విగ్రహనికి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను మాధవానంద సరస్వతి స్వామి, జక్కి కృష్ణ అవధాని వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు మహా అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.15న సాయంత్రం పెద్దమ్మతల్లికి బోనాలు,16న జాతర ఓడి బియ్యం పోసుకునే కార్యక్రమాలు ఉంటాయని బాలయ్య కనకయ్యలు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని వారి కృపకు పాత్రులు కావాలని ముదిరాజులు కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ



పందిళ్లు,త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.గ్రామ మాజీసర్పంచ్ కాంతాల నారాయణరెడ్డి పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం 9గుంటల భూమి విరాళంగా అందజేశారని చెప్పారు.9గుంటల స్థలంలో దాదాపు 80లక్షల రూపాయలతో విశాలమైన స్థలంలో పెద్దమ్మతల్లి ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మించినట్లు వారు వివరించారు. ఆలయ నిర్మాణం కోసం సహకరించిన భక్తులందరికీ,కుల సంఘం సభ్యులందరికీ ముదిరాజులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గూళ్ల బాలయ్య, సంఘం అధ్యక్షుడు గూళ్ళ కనకయ్య, ఉపాధ్యక్షులు గూళ్ల వెంకటేశం,కార్యదర్శి పిల్లి కొమురయ్య ,డైరెక్టర్లు గూళ్ల రవి, పోలవేణి సంపత్,పిల్లి శ్రీనివాస్, పిల్లి రమేష్,పిల్లి వేణు,గూళ్ల బాలయ్య, ముదిరాజ్ కులస్తులు హనుమడ్ల సత్యనారాయణ, గుళ్ళ మధు,తదితరులు ఉన్నారు. భవిష్యత్తు లో పెద్దమ్మ తల్లి జాతరను మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ముదిరాజులు పిఆర్పి న్యూస్ ద్వారా తెలిపారు.



## జనత నగర్ హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అండ్ ఎస్ బి గేటుకు తాళం వేసిన కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 12

కూకట్పల్లి మూసపేట పరిధిలో జనతా నగర్ లో ఉన్న హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి వాటర్ ట్యాంక్ నుండి నీటి అమ్మకం చేత. మూసాపేట్ డివిజన్ లో ఉన్న బస్తీ వాసులకు నీటి ఇక్కట్లు ఏర్పడుతున్నాయని, మూసాపేట్ బస్తీ వాసుల నీటి కొరత తీరెంత వరకు నీటి అమ్మకం జరుగొద్దంటూ.హెచ్ ఎం డబ్ల్యు ఎస్ హ్యాండ్ ఎస్ బి గేటుకు తాళం వేసిన స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ శ్రీ కొడిచెర్ల మహేందర్ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి ప్రధాన కార్యదర్శి రవి గౌడ్ , బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ దోమల శ్రీనివాస్ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షులు జానకి, డివిజన్ ఉపాధ్యక్షులు అబ్బాస్ రాజేశ్వరి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో పడి మృతి చెందిన వారి బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.మురళీ నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 11మహబూబాబాద్ జిల్లానెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన కీఎశేఎ సోమరపు ప్రవీణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణిస్తున్న కారు శనివారం ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లిన ఘటనలో తండ్రితో పాటు కుమారుడు, కూతురు మృతి చెందిన విషయం తెలుసుకొని ఈరోజు వారి ఇంటికి వెళ్లి బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని అధైర్య పాడవద్దని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు అదేవిధంగా నెల్లికుదురు మండలం పద్మశాలి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## తాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ ఎంపీడీవో కార్యాలయంలో మంచినీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులతో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు సమీక్ష నిర్వహించారు.వేసకాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.బోర్ వెల్స్,హ్యాండ్ పంపులకు మరమ్మతులు చేపట్టాలన్నారు.మంచినీటి ట్యాంకుల పరిస్థితి,లీకేజీలపై పరిశీలన చేసి ట్యాంకుల మరమ్మత్తులు చేయించాలని కలెక్టర్ సూచించారు.

# పుర ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం

జనసముద్రం రామకృష్ణాపూర్ పురపాలక పరిపాలన శాఖ,హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవము ను పురస్కరించుకొని స్థానిక ఠాగూర్ స్టేడియం నందు పట్టణ మహిళలకు పలురకాల పాటల పోటీలు (కబడ్డీ, లెమన్ స్పూన్,టగ్ ఆఫ్ వార్,మ్యూజికల్ చైర్,బంప్ బ్లాస్ట్)వంటి పలు క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది.పలువురి మహిళలకు శాలువాలు కప్పి సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమములో మున్సిపల్ కమీషనర్ రాజు,పట్టణ రెండవ ఎస్ ఐ లలిత, డిప్యూటీ ఇంజనీర్ సుమతి, డాక్టర్ మానస, యూపీహెచ్ సీ, మందమర్రి,పట్టణ మహిళలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో చెల్పూర్ గ్రామంలో విద్యార్థిని మృతి.



జనసముద్రం న్యూస్:(మార్చి 11) హుజురాబాద్.
హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన బండారి రమ్య(14) తీవ్ర జ్వరంతో మృతి చెందింది.రమ్య గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతుండగా హనుమకొండ లోని ఒకం ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించి మందులు వాడగా కొంత తగ్గడంతో ఇంటికి తీసుకొచ్చారు. మళ్లీ వారం రోజుల క్రితం జ్వరం రాగా స్థానిక వైద్యునికి చూపించి మందులు వాడుతుండగా సోమవారం రాత్రి తీవ్రంగా జ్వరం రావడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకెళ్దామని సిద్ధమయే క్రమంలో ఒక్కసారిగా రమ్య మృత్యువాత పడింది.రమ్య గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. కూతురు మృతి చెందడంతో తల్లిదండ్రులు రోధించిన తీరు పరువురిని కంటతడి పెట్టించింది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 11
ఉట్నూరు మండలంలోని హస్నాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా అజయ్ పవర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అజయ్ పవర్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తూ ఉద్యోగుల సైతం మహిళలు రాణించడం అభినందనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు



తిరుపతి. జావిందర్. రవీందర్ సుధాకర్ రెడ్డి. భాగ్యలక్ష్మి. అరుణ.స్వాతి. లక్ష్మి బాయి లు పాల్గొన్నారు.

## త్రాగునీటి జాగ్రత్తలు, వడదెబ్బపై అవగాహన, ఆశామిత్ర లంకా కొండయ్య





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర మార్చి 11:
మండల పరిధిలో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్విరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి బాయ్ ఆదేశాల మేరకు పీహెచ్ సి పారా మెడికల్ సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్ వైజర్స్ ఆర్ వి సుబ్బలక్ష్మి, ఎచ్ వి సరోజినీ దేవి, ఎచ్ యస్ లంకా కొండయ్య లు సెక్టర్ వైజ్ గా ఫీల్డ్ విజిట్ చేసి ప్రస్తుతం ఎండలు విపరీతంగా పెరుగుతున్నాయి. కనుక ప్రజలకు సంపూర్ణ%శీ%గా వడ దెబ్బ లక్షణాల గురించి వివరిస్తూ ఓ ఆర్ యస్ పాకెట్స్,గ్లూ కోజ్ పాకెట్స్ కు రైతు కూలీలకు వృద్ధులకు అందిస్తున్నారు. అదే విధంగా గ్రామీణ త్రాగునిటీ వ్యవస్థను (ఓవర్ హెడ్ ట్యాంక్ ను పరిశీలించి సరైన పద్దతిలో బ్లీచింగ్ కల్పటం, క్లీనింగ్, లాగ్ బుక్ ఏర్పాటును )పరిశీలన చేసి జిపి, త్రాగునిటీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.
ఆయా పారా మెడికల్ సిబ్బంది ఎవరి ప్రాంతంలో వారు వడదెబ్బపై అవగాహన పరచి ఒ ఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో వుంచు కోవాలి అని సూచించారు. ఈరోజు ఉదయం శ్రీ రామ్ నగర్ కోల్డ్ స్టోరేజ్ వద్ద సుభాబుల్ లోడు కూలీలకు గ్లూకోజ్ పాకెట్స్ పంచి పెట్టి ప్రజలను చైతన్య పరిచినారు. కొండయ్య తొండల గోపవరం ఓవర్ హెడ్ ట్యాంక్ పరిశీలన చేసి వాటర్ వర్క్, జిపి సిబ్బంది కీ పలు సూచనలు ఇచ్చారు.

## ప్రతి ఒక్క విద్యార్థి గమ్యాన్ని చేరుకునేలా కృషి చేయాలి
## ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్




ఖానాపూర్ నియోజకవర్గ
జన సముద్రం న్యూస్ మార్చి 11
జీవితంలో నిర్దిష్ట మార్గదర్శకత్వంలో నడుస్తూ గమ్యాన్ని చేరుకునేలా ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ మరియు విద్యార్థులకు వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు జనరల్ స్టడీస్ సాధారణ గణితం ఇంగ్లీష్ రీజనింగ్ అంశాలపై100 రోజుల శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 లో 438 మార్కులు సాధించిన రోహిత్

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 11
ఉట్నూర్ మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి వాగ్మా రే జగ్జీవన్ కుమారుడు వాగ్మారే రోహిత్ గ్రూప్ 1పరీక్ష ఫలితాలలో సత్తా చాటాడు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1.2.3. పరీక్షలకు ఆయన హాజరవ్వగా సోమవారం విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో 900 మార్కులకు గాను 438 మార్కులు సాధించాడు. దీంతో ఆయను మంగళవారం కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.



## వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

జనసముద్రం న్యూస్ మార్చి 11
బెజ్జాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పూసాలసాయికుమార్ తన పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకు లో బ్లడ్ డొనేషన్ చేయడం జరిగింది , ఆనందనిలయంలో( వృద్ధాశ్రమం లో) వృద్దులకు,పిల్లలకు మరియుజిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో తలసేమియా,సికిల్సెల్ పిల్లలు, పేషంట్స్ కి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ భాస్కర్ రెడ్డి ,బద్రిహరీష్, మిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇదే విధంగా రాబోయే రోజుల్లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేస్తూ ఉండాలని,నిన్ను ఆదర్శంగా






తీసుకొని యువత వారి పుట్టినరోజులు కూడా ఇదే విధంగా సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలని కోరడం జరిగింది.

## ప్రభుత్వ అధికారిని బెదిరించి, డబ్బులు వసూలు చేసిన రౌడీ షీటర్ ముఠా అరెస్ట్

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 11
ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి మరియు పరిసర ప్రాంతాలలో గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా, భూమి సెటిల్‌మెంట్ దందాలు చేస్తూ, వారి అక్రమాల పై ఎదురు తిరిగిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్న అమాయక ప్రజలు, వ్యాపారాలు మరియు ప్రభుత్వ అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న రౌడీ షీటర్ ముఠాను మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై, ఏ. అనిల్ లు అరెస్టు చేశారు.




**అరెస్టు అయిన నిందితుల వివరాలు:**
1.ంజర్ల అజయ్, వయస్సు: 31 సం., కులం: మున్నూరుకాపు, చిరునామా: రాజేశ్వర్‌రాపేట్ గ్రామం, మెట్‌పల్లి మండలం.
2.బత్తుల భరత్, వయస్సు: 36 సం., కులం: ఎస్సీ-మాల,చిరునామా:ఇందిరానగర్,మెట్‌పల్లి మండలం.
3.జెట్టిలక్ష్మణ్,వయస్సు:33సం.,కులం:మున్నూరుకాపు, చిరునామా: దుబ్బవాడ, మెట్‌పల్లి మండలం.
4.పరారీలోఉన్ననిందితుడు:ఎన్నంరమేష్‌చిరునామా: రాజేశ్వర్‌రాపేట్ గ్రామం, మెట్‌పల్లి మండలం.

**నేర వివరాలు:**
1.నిందితులు ఒక ముఠాగా ఏర్పడి గత కొంత కాలం నుండి అక్రమ ఇసుక, మొరం రవాణా చేస్తూ,సెటిల్‌మెంట్‌దందాలుచేస్తూ, అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఎవరైనా వారి మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించేవారు. ఈ విధంగా వచ్చిన డబ్బులను పంచుకుని ఖర్చు చేసుకునేవారు.
2..ముఖ్యంగ ఇందులో బత్తుల భరత్ అనునతడు గతం లో వివిధ నేరాలకు పాల్పడగా అతని పై మెట్పల్లి పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ కలదు మరియు ఇతర కేసుల లో నిందితుడిగా ఉన్నాడు.
3.తేదీ: 12-02-2025న రెంజర్ల అజయ్ రాజేశ్వర్‌రాపేట్‌లో అక్రమ మొరం రవాణా చేస్తుండగా, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ్ కుమార్ మరియు వర్క్ ఇన్‌స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారు. వెంటనే అజయ్ ఈ విషయాన్ని ఎన్నం రమేష్‌కు ఫోన్ ద్వారా తెలియజేయగా, రమేష్ అక్కడికి వచ్చి డీఈఈ అరుణోదయ్ కుమార్‌ను దూషించాడు. వారి అక్రమ రవాణాను అడ్డుకుంటే డీఈఈ అరుణోదయ్ కుమార్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని రమేష్ బెదిరించడంతో డీఈఈ అరుణోదయ్ కుమార్ భయపడి అక్కడి నుంచి పారిపోయారు.
ఆ తర్వాత బత్తుల భరత్ డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని, చంపుతామని బెదిరించి, కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
తేదీ: 15-02-2025న జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈ అరుణోదయ్ కుమార్‌కు ఫోన్ చేసి, వెంకట్రావుపేట్ గుట్ట వద్దకు వచ్చి మాట్లాడాలని, సమస్య పరిష్కరించుకోవాలని, లేకపోతే చంపుతామని బెదిరించారు. దీంతో భయపడిన డీఈఈ అరుణోదయ్ కుమార్ బత్తుల భరత్‌కు ఫోన్ ద్వారా రెండుసార్లు మొత్తం లక్షా పది వేలు పంపించారు. నలుభై వేలు నగదు రూపంలో జెట్టి లక్ష్మణ్‌కు ఇచ్చారు.
ఆ తర్వాత కూడా తరుచు వారు డీఈఈ అరుణోదయ్ కుమార్ కు ఫోన్ చేసి మిగతా లక్ష యాభైవేల రూపాయలు ఇవ్వాలని లేకపోతే చంపుతామని బెదిరింపులకి పాల్పడగా, వారి వేదింపులు తట్టుకోలేక డీఈఈ అరుణోదయ్ కుమార్ గారు తేది:06-03-2025 రోజున ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.
తేదీ:10-03-2025రాత్రిముగ్గురు నిందితులయిన, అజయ్, భరత్, లక్ష్మణ్‌లు గండి హనుమాన్ టెంపుల్ సమీపం లో మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై, ఏ. అనిల్ పట్టుకొని వారి వద్ద నుండి రెండు ఫోన్‌లు మరియు ఎనుబై వేల రూపాయల నగదు స్వాధీనపరుచుకొని తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరుచానైనది. పరారీలో ఉన్న మరో నిందితుడు ఎన్నం రమేష్‌ను అతి త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

**హెచ్చరిక:**
మెట్‌పల్లి సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్‌మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయి మరియు అట్టి నేరస్తులపై పి.డి. ఆక్ట్ విధించబడును..

## ఉద్యోగ అవకాశాలు ఇప్పిస్తామని మోసం చేసిన ఓ ప్రైవేట్ సంస్థ కోచింగ్ సెంటర్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 12
కూకట్పల్లి పరిధిలో మోసపోయిన విద్యార్థులు రాజేశ్వర్ రావు కి ధన్యవాదాలు తెలిపారు ఎవియేషన్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్న ఓ ప్రైవేట్ కోచింగ్ సెంటర్ ను నమ్మి మోసపోయిన కొందరు గ్రామీణ ప్రాంతా విద్యార్థులు, గత నెల 22'వ తారీఖున బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆశ్రయించగా, విద్యార్థుల దగ్గర నుంచి వివరాలు తెలుసుకుని, సదరు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ యజమానిని పిలిచి డబ్బులు తీసుకొని అవకాశాలు కల్పించకపోగా వారిని మోసం చేసినందుకు విద్యార్థులకు క్షమాపణ చెప్పి వారి దగ్గర నుంచి తీసుకున్నటువంటి డబ్బులను తిరిగి ఇచ్చేయాలని తెలియజేశారు, సదరు యజమాని 50% డబ్బులు తిరిగి ఇవ్వడానికి అంగీకరించి మంగళవారం రోజున విద్యార్థులకు చెల్లించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులందరూ చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిర పడదామని ఎంతో ఆశతో అప్పు చేసుకొని మరి ఫీజులు కడితే, తెలియని ప్రాంతంలో మోసపోయామని గ్రహించి బాధపడుతున్న సమయంలో పెద్దన్న లాగా మా సమస్యపై స్పందించి మాకు న్యాయం చేసినందుకు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు కి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారు చేసినటువంటి ఈ సహాయానికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ రాజేశ్వర్ రావు సార్ అని అన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టించి వారి తిరుగు ప్రయాణానికి సహకరించారు.

## మైనార్టీ పేద కుటుంబాలకు రంజాన్ కానుక,ఇఫ్తార్ విందును ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలి

### వేసవికాలంలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)
జనసముద్రం న్యూస్ భువనగిరి:
-గత ప్రభుత్వంలో రంజాన్ సందర్భంగా మైనార్టీ పేద కుటుంబాలకు రంజాన్ కానుక కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చేది,అదే విధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రంజాన్ కానుకను పేద కుటుంబాలకు ఇవ్వవలసిందిగా మరియు రంజాన్ ఇఫ్తార్ విందును కూడా ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయవలసిందిగా మరియు 2014 ముందు భువనగిరి పట్టణంలో నీటి కష్టాలు అనుభవించిన ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి కృషితో మిషన్ భగీరథ వాటర్ ని ఇట్టింటికి అందించడం ద్వారా నీటి కొరత తొలగిపోయింది.కానీ ఈ వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బంది కలగకుండా నల్లాలు రోజు వదిలి,మరుసటి రోజు తప్పక ఇవ్వవలసిందిగా



కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ



వీ కిరణ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిరచ్చశ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఇట్టబోయిన గోపాల్,కుశంగల రాజు,తాడం రాజశేఖర్,బర్రె రమేష్,తుమ్మలపాండు,బబ్లు,ఇస్మాయిల్,సైదులు, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# జైపూర్ కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్







జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 11: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ జైపూర్ మండల కేంద్రం లోని కేజీబీవీ స్కూల్ ను మంగళవారంరోజున ఆకస్మికంగా సందర్శించినారు. స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కాలేజి ని పరిశీలించారు.స్కూల్ నందు గల భోజనశాలను పరిశీలించి రోజు వారి మెనూ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యత తో కూడిన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ,స్కూల్ స్పెషల్ ఆఫీసర్ , సిబ్బందిని అదేశించారు.పదవ తరగతి విద్యార్ధినులకు సలహాలు సూచనలు అందించారు. తదనంతరం మండలం లో గల కిష్టాపూర్, నర్వ, రసూల్ పల్లి,టేకుమట్ల గ్రామాలల్లో జాతీయ రహదారి పనుల పురోగతిని పరిశీలించారు.ఇట్టి కలెక్టర్ పర్యటన లో జి. సత్యనారాయణ జైపూర్ ఎంపీడీఓ,వనజ రెడ్డి జైపూర్ తహసీల్దార్,శ్రీపతి బాపు రావు జైపూర్ ఎంపీవో,జాతీయ రహదారి సంబందించిన కాంట్రాక్టర్ , ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కోమటి శ్రీనివాస్..



జనసముద్రం న్యూస్:(మార్చి 11)హుజురాబాద్.
హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా కోమటి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడి వలె పనిచేసి రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు,ఎంపిటిసిలు,జడ్పిటిసి లను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవా ఆశ్రమంలో కొనసాగనున్న రెండో బ్యాచ్ ఉచిత యోగ, మెడిటేషన్ కార్యక్రమాలు



జనసముద్రంన్యూస్,
మార్చి 11, మాచర్ల.
శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో శ్రీశైలం రోడ్ లో గలస్వామి వివేకానంద సేవాశ్రమంలో కొనసాగుతున్న రెండవ బ్యాచ్ ఉచిత యోగ, ప్రాణామయం మరియు మెడిటేషన్ కార్యక్రమాలు. జాయిన్ కావాల్సినవారువెంటనేఈక్రిందిఫోన్ నంబర్స్ ను సంప్రదించగలరు..మెట్టు గోవిందరెడ్డి.9440006813,9346162835.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 11 మార్చి
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట లో తేదీ: 11 /03/2025 రోజున ఫిర్యాది తన సిబ్బందితో జమ్మికుంట (టౌన్) లో పెట్రోలింగ్ చేయుచుండగా ప్రతివాది మండల ప్రశాంత్ తండ్రి: సమ్మయ్య వయసు: 33 కులము: ముదిరాజ్ గ్రామం: విలాసాగర్ అనునతను ట్రాక్టర్ నెంబర్ TG-02-యఫ్.యల్.-4766 అను ట్రాక్టర్ లో అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తూ ఉండగా జమ్మికుంట లోని కొత్తపల్లి బ్రిడ్జి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని మండల ప్రశాంత్ పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ.వరంగంటి రవి తెలిపారు.

## ప్రధాన రహదారిపై ఆక్రమణలను తొలగించాలి : ఎస్ఐ రాజ్ కుమార్.



జనసముద్రం న్యూస్ , పినపాక, మార్చి 11
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు లో ఎస్సై రాజ్ కుమార్ ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లోని షాప్ నిర్వాహకులకు ఎస్ఐ రాజ్ కుమార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆర్ అండ్ బి నిబంధనల మేరకు గతంలో జరిగిన రోడ్డు విస్తరణ నిబంధనలను అనుసరించి రోడ్డు కొలతలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, ఇతర దుకాణాలు వెంటనే తొలగించాలని ఈ.బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులకు గురి చేసే విధంగా కొంతమంది షాప్ నిర్వాహకులు ప్రవర్తిస్తున్నారని, తక్షణమే అటువంటి ఆక్రమణలను తొలగించకపోతే కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీ వరకు ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఈ సమస్యపై దుకాణదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## బాబ్జ రాథోడ్ తేర్వి కార్యక్రమానికి లంబడా జేఏసీ నాయకులు హాజరు



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 11 మండలంలోని ఆశ పల్లి రాము నాయక్ తండ గ్రామానికి చెందిన బాబ్జ రాథోడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన తేర్వి కార్యక్రమము మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లంబాడా జేఏసీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ ఉపాధ్యక్షులు నేతవాత్ రాందాస్ నాయక్ . రాథోడ్ భీమ్ రావు నాయక్ ఆత్రం భుజంగరావు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన గ్రామానికి చేసిన సేవలను కొన్నాడారు. ఈ కార్యక్రమంలో గ్రామాలకు చెందిన ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ సైబర్ కుట్రను భగ్నం చేసిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ మార్చి 11
భారీ సైబర్ కుట్రను భగ్నం చేసినట్లు అదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఐదుగురు బీహార్ సభ్యుల సైబర్ ముఠాను టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లుఎ వన్ పరారీలో ఉన్నారన్నారు. ముఠా టార్గెట్ పాత ఫోన్లు కొనుగోలు చేయడం అన్నారు. దీంతో బీహార్ కు చెందిన ఐదుగురు ఆదిలాబాద్ లో ప్రజల నుంచి పాత ఫోన్లు కొనుగోలు చేసి టిఫిన్ డబ్బాలు ఇచ్చేవారని అన్నారు. ఈ ఫోన్లను అనంతరం సైబర్ క్రైమ్ లకు వినియోగించే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు. డి.ఎస్.పి నాగేందర్. ఎస్సై లు సిఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల యువకుడికి గ్రూప్ 2 లో 70 వ ర్యాంక్



జనసముద్రం న్యూస్:(మార్చి 11) హుజురాబాద్.
సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన సొంతపూరి నిఖిల్ రెడ్డి ఈరోజు ప్రకటించిన గ్రూప్2 లో 70వ ర్యాంకు సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.నిఖిల్ రెడ్డి హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హెడ్రన్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం 10వ తరగతి వరకు,ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణ జూనియర్ కళాశాలలో,అలాగే ఇంజనీరింగ్ శ్రీనిధి కళాశాలలో పూర్తి చేశాడు.గతంలో గ్రూప్ 4 పరీక్షలలో ఏడవ ర్యాంకు సాధించి ప్రస్తుతం కరీంనగర్ డిటీఓ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు.తాజాగా గ్రూప్-2 లో 70వ ర్యాంక్ సాధించడం పట్ల స్థానికులు వర్షం వ్యక్తం చేశారు. అతడికి డిప్యూటీ తహసిల్దార్ గా ఉద్యోగం వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది.నిఖిల్ రెడ్డి గ్రూపులో 2 లో ర్యాంక్ సాధించడం పట్ల అతని కుటుంబ సభ్యులు,మిత్రులు అభినందనలు తెలిపారు.

## మల్లికార్జున స్వామి,వీరన్న భద్రకాళి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)
జనసముద్రం న్యూస్
బొమ్మలరామారం మండలం ప్యారారం,రామస్వామి తాండ గ్రామాల్లోని మల్లికార్జున స్వామి,వీరన్న భద్రకాళి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్.వారితోపాటు పిఎసిఎస్ చైర్మన్ బాలనర్సింహ,మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్,మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి,నవీన్ గౌడ్,మల్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



జనసముద్రం న్యూస్ మార్చి 11
చిన్న శంకరంపేట మండలం మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట్ మండలంలోని గచ్చిగట్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు.
ఈ కార్యక్రమంలో శంకరంపేట పట్టణ ఏఎస్ఐ లక్ష్మణ్, తాజా మాజీ సర్పంచ్ మీనా రవీందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మురళి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండారి యాదగిరి, లింగం రాజ్, గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉట్నూర్ తాజా మాజీ జెడ్పిటిసి చారులత రాథోడ్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 11
ఇంటివల ఉట్నూర్ ఎన్.టీ.ఆర్ నగర్ కు చెందిన పిండి మల్లవ్వ కొడుకు పిండి విజయ్ కామాయిపేట్ అడవిలో అదుపు తప్పి బావిలో పడి చనిపోవడం జరిగింది విషయం తెల్సుకున్న ఉట్నూర్ తాజా మాజీ మాజీ జెడ్పిటిసి చారులత రాథోడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు పరామర్శించరు.

## చిన్నారిని ఆశీర్వదించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.11)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామ వాస్తవ్యులు యంజాల ప్రవీణ్-రమాదేవిల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలో బేబీ “అగస్తియ” ను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.

## చిన్నారిని ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్(మార్చి.11)
బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామానికి చెందిన యంజాల ప్రవీణ్ కుమార్తె మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.